క్లుప్తంగా

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



బండిపాలెం(జగ్గయ్యపేట): నిరంతర యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చిని ఎంపీడీవో నితిన్ పేర్కొన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గ్రామంలోని సచివాలయంలో గురువారం యోగాపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు యోగాపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి జగ్గయ్య, యోగా ట్రైనర్ అశ్వని, ఏఎన్‌ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకులం ప్రిన్సిపాల్‌గా లక్ష్మీసుజాత



జగ్గయ్యపేటఅర్బన్: జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పనిచేస్తున్న కొండపల్లి లక్ష్మీసుజాతకు పదోన్నతి లభించింది. ఆమె అదే కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. పదోన్నతి పొందిన లక్ష్మీసుజాతకు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

11 కేవీ విద్యుత్ వైర్ అపహరణ

కంచికచర్ల: మండలంలోని మోగులూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తులు 500 మీటర్ల 11కేవీ విద్యుత్ వైర్‌ను అపహరించారని ఆ శాఖ ఏఈ దిబ్బయ్య గురువారం తెలిపారు. ఈనెల 26 రాత్రి సమయంలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవటంతో గ్రామంలోని లిఫ్ట్ ఇరిగేషన్‌కు సరఫరా అయ్యే విద్యుత్‌వైర్లు తెగి కిందపడిపోయాయి. 500 మీటర్ల వరకు ఉన్న విద్యుత్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు వివరించారు. ఈమేరకు కంచికచర్ల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏఈ తెలిపారు.

ఇద్దరికి స్వల్ప గాయాలు

వీరులపాడు: ఓ లారీ అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే..గురువారం ఖమ్మం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న లారీ మండలంలోని జుజ్జూరు తోటమూల వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్లకు స్వల్ప గాయాలయ్యాయి. మలుపు వద్ద కనీసం సూచిక బోర్డులు కూడా లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఇకనై అధికారులు స్పందించి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

ఆటో బోల్తా..ఆరుగురికి గాయాలు

నందిగామటౌన్: పట్టణ సమీపంలోని పల్లగిరి మునేటి బ్రిడ్జిపై గురువారం రాత్రి ఆటోబోల్తా పడిన ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. సేకరించిన సమాచారం మేరకు ప్రయాణికులతో నందిగామ నుంచి మధిర వైపు వెళ్తున్న ఆటో పెద్దబ్రిడ్జి వద్దకు వచ్చే సరికి అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న పల్లగిరి, మాగల్లు, గుమ్మడిదుర్రు, మధిర గ్రామాలకు చెందిన ఒకవ్యక్తితోపాటు ఐదుగురు మహిళలకు గాయాలయ్యాయి. గమనించిన పరిసర ప్రాంత ప్రజలు క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు సేకరించారు.

ఆతిథ్య రంగం ఎంతో కీలకం : ఆర్డీవో



నందిగామరూరల్: స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా హోటళ్లు, లాడ్జీలు, హోమ్‌స్టే, ధర్మ సత్రాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఆర్డీవో కె.బాలకృష్ణ సూచించారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలోని నిర్వాహకులకు ఆయా హోటళ్లు, లాడ్జీల నిర్వాహకులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ లీఫ్ రేటింగ్ స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంలో ఆతిథ్య రంగం కూడా కీలకంగా మారిందన్నారు. ఆహార నాణ్యత, తాగునీరు, నీటిని పొదుపు చేయడం, చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం నిషేధం తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా సురక్షిత పారిశుధ్య సౌకర్యాల నిర్వహణను అమలు చేయాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్‌లోని ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

కూటమి నిర్లక్ష్యం..ప్రజల పాలిట శాపం

- అసంపూర్తిగా ప్రభుత్వ భవన నిర్మాణ పనులు
- ప్రజలకు అందని సేవలు



వత్సవాయి మండలం భీమవరంలో పూర్తికాని రైతుభరోసా కేంద్రం భవనం పనులు



భీమవరంలో అసంపూర్తిగా మిగిలిన సచివాలయ భవనం

వత్సవాయి: సార్వత్రిక ఎన్నికల సమయానికి 90శాతం పనులు పూర్తయిన ఆయా ప్రభుత్వ భవనాల పనులను పూర్తిచేయడంలో కూటమి ప్రభుత్వం ఏడాదిగా అనుసరిస్తున్న తీవ్ర నిర్లక్ష్యం ప్రజల పాలిటశాపంగా మారింది. వత్సవాయి మండలంలోని ఆయాగ్రామాల్లో అసంపూర్తిగా మిగిలిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, ఆస్పత్రి భవనాల పనులే ఇందుకు నిదర్శనం. మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గ్రామస్వరాజ్యం దిశగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి కోట్లాది రూపాయలతో గ్రామసచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, రైతుభరోసా కేంద్రాల నిర్మాణం చేపట్టింది.

90శాతం పనులు పూర్తిచేసినా...

గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయానికి మండలంలోని 19 గ్రామసచివాలయాలకుగాను నాలుగు భవనాల పనులు పూర్తయ్యాయి. మిగిలిన భవనాల పనులు 90శాతం పూర్తయ్యాయి. గతేడాది జూన్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆయా పనులను పూర్తిచేయడంలో ఏడాదిగా మీనమేషాలు లెక్కిస్తోంది. సచివాలయ వ్యవస్థను అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టినందున ఆయా భవనాలను పూర్తిచేస్తే, అప్పటి ప్రభుత్వానికి ఎక్కడ మంచిపేరు వస్తుందోనని దురుద్దేశంతో ఆయా భవనాల పనులకు నిధులు మంజూరు చేయకుండా పనులు నిలిపివేసింది. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం నిరుపయోగంగా మారింది. కొద్దిపాటి నిధులతో పనులు పూర్తి చేస్తే, సచివాలయ సిబ్బంది విధుల నిర్వహణకు అనుకూలంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇక అత్యవసర సేవల విభాగంలో ఉన్న పీహెచ్‌సీ పనులను సైతం కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఆయా ప్రభుత్వ భవనాల పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజాధనం వృథా కాకుండా చూడాలని వత్సవాయి మండల ప్రజలు కోరుతున్నారు.



భీమవరంలో పీహెచ్‌సీ భవనం పరిస్థితి ఇది



మక్కపేటలో పూర్తికాని పీహెచ్‌సీ భవనం పనులు



చిట్టేలలో నిలిచిన సచివాలయం భవనం పనులు

పార్లమెంటు పరిశీలకుడిని కలిసిన నాయకులు



జగ్గయ్యపేటఅర్బన్: వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు మోదుగుల వేణుగోపాలరెడ్డిని ఆ పార్టీ పేట నాయకులు గురువారం గుంటూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. వేణుగోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. పుష్ప గుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్, ఆపార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి శీలం మంగారావు, జగ్గయ్యపేట పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు దివ్వెల రామారావు, ప్రధానకార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, ట్రేడ్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు గంగోలు వినోద్‌కుమార్, ప్రచార విభాగం పట్టణ అధ్యక్షుడు గోగుల వెంకన్న తదితరులు ఉన్నారు.

ప్రధానోపాధ్యాయులు బదిలీ

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట బాలుర హైస్కూల్ హెచ్‌ఎం మాధవీలత, నందిగామ మండలంలోని మాగల్లులో పాఠశాలకు బదిలీ అయ్యారు. ఆస్థానంలో మల్కాపురం బాలుర హైస్కూల్ హెచ్‌ఎం పారేపల్లి నాగేశ్వరరావు బదిలీపై వచ్చారు. పట్టణంలోని బాలికల హైస్కూల్ హెచ్‌ఎంగా కస్తాల హేమమాధవి బదిలీపై వచ్చి గురువారం బాధ్యతలు స్వీకరించారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు : కమిషనర్



మున్సిపల్ కమిషనర్ రమణబాబు

నందిగామటౌన్: నందిగామ పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటిని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమణబాబు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో పైప్‌లైన్‌ల లీకేజీ తదితర కారణాలతో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని గుర్తించి అందుకనుగుణంగా మరమ్మతులు నిర్వహించినట్లు తెలిపారు. తాగునీటి సరఫరా నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించినట్లు వివరించారు. కీసర మునేటిలో అదనంగా బోర్లు వేసి పట్టణంలోని ముక్కపాటి కాలనీ, డీవీఆర్ కాలనీ, రైతుపేట, ఎస్సీ కాలనీ, తదితర ప్రాంతాలకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. పట్టణ ప్రజల అవసరాలకు తగినట్లుగా తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో రోడ్ల మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

పెనుగంచిప్రోలు: వైఎస్సార్ సీపీ పెనుగంచిప్రోలు, వత్సవాయి, జగ్గయ్యపేట మండలాల కమిటీలను గురువారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. పెనుగంచిప్రోలు మండల పార్టీ ఉపాధ్యక్షులుగా తమ్మిశెట్టి సోమయ్య, జక్కులూరి దేవదాసు, ప్రధాన కార్యదర్శులుగా గోనెల శివ, బోశెట్టి రామారావు, భీమవరపు కృష్ణబాబు, కోశాధికారిగా గుర్రాల గోపి, కార్యదర్శులుగా మొండితోక రామయ్య, బొడ్డు రవి, ఏనుగుల నాగిరెడ్డి, అంగడాల సాంబయ్య, బారు అచ్యుతరావు నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కనగాల గోపి, పాపట్ల బాలి, గౌర్రెముచ్చు మల్లి, పనుగోటి హజరయ్య, కనపర్తి రామకృష్ణ, షేక్ నాగుల్‌మీరా, చాట్ల సురేష్, తీగల కృష్ణ, యర్రంశెట్టి నాగబాబు, కోట పరిశుద్ధ, బెల్లంకొండ కోటేశ్వరరావు, గెంటల వెంకట గోపాలకృష్ణ, భూక్యా బాలాజా, కాకాని చిన్న రామయ్య, దారా గంగరాజు నియమితులయ్యారు.

వత్సవాయి మండల కమిటీ..

వత్సవాయి మండల పార్టీ ఉపాధ్యక్షులుగా తెల్లమేకల సోమరాజు, రామావతు రాంబాబు, ప్రధానకార్యదర్శులుగా యేసు నాగేశ్వరరావు, పసుపులేటి సీతారామయ్య, నలజాల నారాయణరావు, కోశాధికారిగా కర్నాటి వెంకటనారాయణరెడ్డి, కార్యదర్శిగా కలతా అమ్మయ్య, జాలా బాబు, పతకమూడి నాగేశ్వరరావు, రాయల సూర్య నారాయణ, మేడి రమేష్ నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నీలం శ్రీకాంత్, అంగడాల హుస్సేన్, గింజుపల్లి మధు, ఐలపోగు గోపాలరావు, వడ్రాణపు శ్రీనివాసరావు, నేలవెల్లి నాగేశ్వరరావు, జాలా పున్నయ్య, గుండ్ల రమేష్, గుంటూరు ఏడుకొండలు, అన్నెపాక రత్నం, షేక్ జాని, షేక్ రజాక్, దాసరి ప్రవీణ్, గుగులోతు శ్రీను, షేక్ సర్వరా సాహెబ్ నియమితులయ్యారు.

జగ్గయ్యపేట మండలం...

వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట మండల పార్టీ ఉపాధ్యక్షులుగా మెట్టు ఏడుకొండలు, బండి రాజు, ప్రధాన కార్యదర్శులుగా గడ్డం రామకృష్ణ, మందడపు జగదీష్, మన్నెం శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా చిగురుపాటి విజయసారధి, కార్యదర్శులుగా నల్లమట్టి హరీష్, యంద్రాతి ప్రకాశం, దారావతు శ్రీను, సయ్యద్ రహీమ్, నల్లాని సుబ్బారావు నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా చుక్కా బాబు, దూబబాల సైదులు, భూక్యా కోటేశ్వరరావు, గోళ్ల రామకృష్ణ, పిట్టల సత్యనారాయణ, ఇనపనుర్తి కోటేశ్వరరావు, రేగళ్ల వేణు, నారా శ్రీనివాసరావు, ఆంబోజి శ్రీనివాసరావు, కొప్పుల ఈశ్వరమ్మ, షేక్ సైదాబీ, ముప్పసాని గంగరాజు, షేక్ మహ్మద్ పాషా, షేక్ ముక్కోజి, అనుమాల లక్ష్మయ్య నియమితులయ్యారు.

ఏటిపట్టు గ్రామాల కమిటీ..

నందిగామ రూరల్: జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండల ఏటిపట్టు గ్రామాలకు సంబంధించి వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షులుగా కావాటి నాగేశ్వరరావు, కొల్లి సాయిరామ్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా తోట నరేష్, లంకా వెంకటేశ్వరరావు, ఏరు ఆంజనేయులు, కోశాధికారిగా మాతంగి వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా బెల్లంకొండ మయాదాస్, యండ్రపల్లి రమేష్, మందా శ్రీనివాసరావు, కాసాని అనిల్, నల్లపు ఆదాం, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గుంటి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఆవుల వెంకటరావు, సయ్యద్‌నాగుల్‌మీరా, మందా సుధాకర్, గుండెపల్లి హనుమంతరావు, షేక్ అబ్దుల్లా, ఎం.కృష్ణ, పల్లెకంటి అనిల్, గుడిమెట్ల ప్రసాద్, దగ్గుపాటి వినోద్‌కుమార్, చింతల రామకృష్ణ, జిల్లేపల్లి రాజు, మేడా నరసింహారావు, పారేపల్లి వీరయ్యలను నియమిస్తూ ఆపార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఒక ప్రకటనను విడుదల చేసింది. ఆయా మండల కమిటీల్లో చోటు కల్పించిన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావుకు కమిటీల సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కాల్వలు ఇలా..మురుగు పారేదెలా!



ముచ్చింతాల ప్రధాన రోడ్డు పక్కన కాలువల్లో పెరిగిన గుర్రపు డెక్క, మొక్కలు



పాఠశాల ఎదురుగా కాల్వలో ముందుకు సాగని మురుగు



రోడ్డు పక్కన నిలిచిన మురుగు నీరు

ముచ్చింతాల(పెనుగంచిప్రోలు): మండలంలోని ముచ్చింతాల గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరంతా రోడ్లపైనే ప్రవహిస్తోంది. మురుగు కాల్వల్లో పూడికతీయకపోవడంతో మురుగు ముందుకు సాగక ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. పలుచోట్ల రోడ్లపైనే మురుగు పారుతుండటంతో గ్రామస్తులు ఇబ్బందిపడుతున్నారు. వర్షాలు పడుతుండటం, మురుగు ఎక్కడికక్కడ నిలిచి ఉండటంతో వ్యాధులు ప్రబలుతాయేమోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మురుగునీరు సజావుగా పారేలా పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు



కొణకంచిలో చిన్నారులకు యోగాపై శిక్షణ ఇస్తున్న ట్రైనర్ అశ్వని



కంచికచర్లలో విద్యార్థులకు శిక్షణనిస్తున్న డ్రాయింగ్ టీచర్ కనకారావు



జగ్గయ్యపేటలో విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన కల్పిస్తున్న కరాటే మాస్టర్ షరీఫ్

కొణకంచి(పెనుగంచిప్రోలు):స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు కొనసాగుతున్నాయి. గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులచే పుస్తక పఠనం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు కథలు చదివి వినిపించారు. డ్రాయింగ్, క్యారమ్స్ ఆడారు. యోగా శిక్షకులు అశ్వని ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాలు, ధ్యానం నేర్పించారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల: వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా కంచికచర్ల గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు డ్రాయింగ్‌పై శిక్షణనిచ్చారు. డ్రాయింగ్ టీచర్ ఎం .కనకారావు మాట్లాడుతూడ్రాయింగ్‌లో మెలకువలను విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, క్రాఫ్ట్ టీచర్ నీలం సర్వేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. కథలు పోటీలు, పుస్తక సమీక్ష తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కరాటే మాస్టర్, కరాటే ఏపీ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్ చిన్నారులకు ఆత్మరక్షణపై అవగాహన కల్పించారు. టీచర్ దోసపాటి నాగేశ్వరరావు, లైబ్రేరియన్ ఎ.ప్రభ, సిబ్బంది శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు.

తప్పని ట్రాఫిక్ కష్టాలు



కీసర-గండేపల్లి రోడ్డుపై నిలిచిన ట్రాఫిక్

కంచికచర్ల: మండలంలోని కీసర-గండేపల్లి రోడ్డుపై ప్రయాణికులు, ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నందిగామ నుంచి కీసర, గండేపల్లి, వీరులపాడు మండలం బోడవాడ, జమ్మవరం, నందలూరు, తాటిగుమ్మి వెల్లంకి తదితర గ్రామాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గండేపల్లి గ్రామ సమీపంలో సెంటిని కర్మాగారం ఉండటంతో ఆ కర్మాగారానికి నిత్యం భారీ వాహనాలు వస్తుంటాయి. అయితే రోడ్డంతా గోతులమయం కావడంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు రోడ్డుపై మోకాలు లోతు నీరు నిలుస్తుండటంతో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అదేవిధంగా ఈరోడ్డులో పలుచోట్ల ఆక్రమణలు పెరిగిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అవరోధం ఏర్పడుతోంది. దీంతో ఈ రోడ్డులో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తూ వాహనాల రాకపోకలు గంటలకొద్దీ నిలిచిపోతున్నాయి. ఇకనైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి ఈ రోడ్డులోని ఆక్రమణలను తొలగించడంతో పాటు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు.

పత్తిసాగుకు రైతుల మొగ్గు



ట్రాక్టర్‌తో దుక్కులు దున్నుతున్న రైతు

- కూటమి ప్రభుత్వంలో మిర్చికి లభించని మద్దతు ధర..
- తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులు
- కూటమి ప్రభుత్వ తీరుతో మిర్చిసాగుపై విముఖత
- మద్దతు ధర ఇవ్వకపోవడంపై ఆగ్రహం
- పత్తిసాగు చేపట్టేందుకు రైతుల ఆసక్తి



పత్తి విత్తనాలను చూపుతున్న రైతులు

నందిగామ రూరల్: నైరుతి రుతుపవనాల కారణంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. నందిగామ మండలంలోని అంబారుపేట, ఐతవరం, కేతవీరునిపాడు, చందాపురం, రాఘవాపురం, పెద్దవరంతో పాటు ఆయా గ్రామాల రైతులు ఖరీఫ్ సాగుకు పొలాలను సిద్ధం చేస్తున్నారు. దుక్కులు దున్నుతూ, గత పంట తాలూకు చెత్తా, చెదారాలను తొలగిస్తున్నారు.అయితే ఈ గతేడాది మిర్చిపంటకు సరైన మద్దతు ధర లభించకపోవడంతో తీవ్ర నష్టాలపాలైన రైతులు ఈసారి పత్తిసాగు వైపు మొగ్గుచూపుతున్నారు. కొందరు రైతులు తక్కువ ధరకు మిర్చిని విక్రయించిగా మరికొందరు ధర పెరుగుతుందనే ఆశతో శీతలగిడ్డంగుల్లోనే నిల్వ చేశారు. ఈ ఖరీఫ్ సాగు కోసం అధికశాతం మంది రైతులు దుకాణాల్లో పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తుండటం గమనార్హం. మిర్చి, మాగాణి పంటలు సాగు చేయాలనుకునే రైతులు పచ్చిరొట్ట సాగు చేసేందుకు యోచిస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి పచ్చిరొట్ట విత్తనాలు నేటికీ పంపిణీ కాకపోవడంతో ఆర్థిక వెసులుబాటు కలిగిన రైతులు ప్రైవేట్ దుకాణాలలో విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. సన్నచిన్నకారు రైతులు మాత్రం రాయితీపై ప్రభుత్వం అందించే జీలుగ, పెసర, మినుము విత్తనాల కోసం వేచి చూస్తున్నారు. భగవంతుని భారం వేసి పత్తి విత్తనాలు విత్తేందుకు సిద్ధమవుతున్నామని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

శ్రీతిరుపతమ్మ వారి ఆలయానికి రూ.లక్ష విరాళం



ఏఈవో తిరుమలేశ్వరరావుకు విరాళం నగదు అందిస్తున్న దాతలు

పెనుగంచిప్రోలు: ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో ఉన్న శ్రీతిరుపతమ్మ వారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి గురువారం పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన సుంకర శ్రీనివాసరావు, మాధురి దంపతులు రూ.50,116, కీ.శే సుంకర చెంచయ్య, బాయమ్మల పేరు మీద గోశాలలో గోవుల సంరక్షణకు రూ.50,116 ఏఈవో తిరుమలేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు ఎం.గోపిబాబు, తదితరులు పాల్గొన్నారు.